జొన్న సాగు.. బహుబాగు



సోమశిల నదీ పరివాహక ప్రాంతంలో సాగు చేసిన జొన్న పంట

- పెట్టుబడి తక్కువ.. ఆదాయం ఎక్కువ..
- కొల్లాపూర్ డివిజన్‌లో 685 ఎకరాల్లో సాగు
- ఆశాజనకంగా పంటలు

కొల్లాపూర్, జనవరి 20 : కొల్లాపూర్ డివిజన్‌లో యాసంగిలో నాలుగు మండలాల్లో 685 ఎకరాల్లో రబీలో రైతులు జొన్న సాగు చేశారు. దీంతో రైతులు పంట దిగుబడులపై అంచనాను వేసుకుంటున్నారు. అనాదిగా చిరుధాన్యాలు మన ఆహారంలో ప్రధాన భూమిక పోషించాయి. అందులో యాసంగిలో సాగు చేసే జొన్నకు ప్రత్యేకత ఉంది. ఆధునిక కాలంలో పాలు, చక్కెర, పదార్థాలు, బియ్యం, గోధుమలు, జంక్‌ఫుడ్స్ మొదలగునవి ఆహారంలో భాగం కావడంతో ప్రజలు రోగాలబారిన పడుతున్నారు. ప్రత్యామ్నాయంగా అనారోగ్యాల బారిపడకుండా క్రమంగా చిరుధాన్యాలను ఆహారంగా తీసుకునేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో జొన్నలను ఆహారంలో భాగం చేసుకుంటున్నారు. కొల్లాపూర్ డివిజన్‌లో ఈ యాసంగిలో కొల్లాపూర్ మండలంలో సోమశిల, అమరగిరితోపాటు కృష్ణానదీతీర గ్రామాల్లో అత్యధికంగా జొన్న పంటను రైతులు సాగు చేశారు. కొలాపూర్ మండలంలో 510 ఎకరాలు, పెద్దకొత్తపల్లి మండలంలో 60 ఎకరాలు, కోడేరు మండలంలో 10ఎకరాలు, పెంట్లవెల్లి మండలంలో 105 ఎకరాల్లో రైతులు జొన్న సాగు చేశారు. ఈ యాసంగిలో సాగు చేసిన పంట మాత్రమే దిగుబడినిస్తుంది. దీంతో జొన్న పంటలో గింజ తాలుపోకుండా శ్రేష్టంగా ఉన్నది. జొన్నలో ప్రొటీన్లు, ఇనుము, క్యాల్షియం, విటమిన్ బీ, పోలిక్ ఆమ్లం వంటి సూక్ష్మ పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. మార్కెట్‌లో జొన్నరొట్టె, వివిధ రకాల జొన్న ఉత్పత్తులకు బాగా డిమాండ్ పలుకుతున్నది. షుగర్, బీపీ రోగుల కారణంగా జొన్నలకు బాగా డిమాండ్ పెరిగింది. ప్రతి ఏటా పెరుగుతున్న బియ్యం క్వింటాల్ ధర రూ.6వేలుకు పైగా ధర పలుకుతుంది. అంతేకాకుండా కొల్లాపూర్, పెంట్లవెల్లి మండలాల పరిధిలో సాగు చేసిన జొన్న సొప్ప కూడా పశుగ్రాసంగా ఉపయోగపడుతుండడంతో మార్కెట్‌లో క్వింటా ధర రూ.5600లు పలుకుతున్నది.

తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి

యాసంగిలో జొన్నసాగుకు పెట్టుబడి తక్కువ, ఆదాయం బాగా ఉంటుంది. దున్నడం, విత్తనాలు వేయడం తప్పా ఇతర పెట్టుబడులు పెద్దగా ఉండవు. దీంతో ఎకరాకు 7,8 క్వింటాళ్ల వరకు పంట దిగుబడిపై రావచ్చని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. యాసంగిలో సాగైన జొన్న పంట ఎలాంటి రసాయనిక ఎరువుల వాడకం ఉండదు. ఈ నేపథ్యంలో యాసంగి జొన్నపంటతో రోగాలబారి నుంచి ప్రజలు ఉపశమనం లభిస్తుంచనుందని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.

గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనకు పెద్దపీట

- ఎంపీ రాములు, ఎమ్మెల్యే కశిరెడ్డి
- బెక్కెరలో జీపీ భవనం ప్రారంభం



జీపీభ వనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ రాములు, ఎమ్మెల్యే కశిరెడ్డి

కల్వకుర్తి, జనవరి 20 : గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని ఎంపీ రాములు, ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బెక్కెర గ్రామంలో నూతనంగా గ్రామ పంచాయతీ భవనానికి, పలు అభివృద్ధి పనులకు వారు ఇరువురు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి వైపు వెళ్తుందని పేర్కొన్నారు. గ్రామస్థులు ఐక్యంగా ఉంటూ గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ఈ సందర్భంగా అవసరమైన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం 20వ ప్యాకేజీలో పెండింగ్‌లో ఉన్న డిస్టిబ్యూటరీ కాలువ పనులు పూర్తి చేసేలా కృషి చేస్తామన్నారు. అంతకుముందు గ్రామస్తులు ఎంపీ, ఎమ్మెల్యేలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, జెడ్పీటీసీ భరత్‌ప్రసాద్‌తో, ఎంపీపీ మనోహర, వైస్ ఎంపీపీ గోవర్ధన్, విజయకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

మీసేవ కేంద్రాల కోసందర ఖాస్తుచేసు కోవాలి

- అదనపు కలెక్టర్ సీతారామారావు

నాగర్‌కర్నూల్, జనవరి 20: జిల్లాలోని కోడేరు, వంగూరు, తాడూరు మండలాల్లోని తీగలపల్లి, మైలారం, కొండారెడ్డిపల్లి, తాడూరులో మీసేవ కేంద్రాల ఏర్పాటు కోసం అర్హులైన అభ్యర్థులు ఈనెల 23వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ సీతారామారావు శనివారం ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 18 నుంచి 35 ఏండ్ల లోపు , స్థానికులై ఉండాలని, డిగ్రీ అర్హతతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, చైర్మన్ ఈ-గవర్నెన్స్ కార్యదర్శి పేరుమీద రూ.500 డీడీ తీసి దరఖాస్తుకు జతపరచాలన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 23 సాయంత్రం 5 గంటలలోపు ఆయా తాసీల్దార్ కార్యాలయాల్లో అందజేయాలని పేర్కొన్నారు.

శనేశ్వర స్వామికి తిలతైలాభిషేకం

శనేశ్వరుడికిపూ జలు చేస్తున్న భక్తులు

బిజినేపల్లి, జనవరి 20: మండలంలోని నందివడ్డెమాన్ గ్రామంలో వెలసిన జేష్టమాత సమేత శనేశ్వరస్వామికి శనివారం ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథ శాస్త్రి ఆధ్వర్యంలో తిలతైలాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుష్య మాసంలో శనేశ్వరస్వామిని దర్శించడం, పూజించడం వల్ల విశేష పుణ్యఫలితమన్నారు. పరమశివుడికి భక్తులు రుద్రాభిషేకం, అర్చనలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాలరావు, సర్పంచ్ సుదర్శన్‌గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బాలికా దినోత్సవ వారోత్సవాలు

నాగర్‌కర్నూల్, జనవరి 20: జాతీయ బాలికా దినోత్సవ వారోత్సవాలు కొనసాగుతున్నాయని జిల్లా సంక్షేమాధికారి వెంకటలక్ష్మి తెలిపారు. వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం బాలికలకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం బేటీ బచావో బేటీ పడావో ప్రతిజ్ఞ చేయించారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

తాడూరు, జనవరి 20 : మండలంలోని ఐతోల్ గ్రామానికి చెందిన పీఈటీ దుర్గం కృష్ణ ప్రసాద్‌గౌడ్(58) శుక్రవారం గుండె పోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు ఎర్రశేఖర్ శనివారం ఐతోల్ గ్రామానికి చేరుకొని కృష్ణప్రసాద్‌గౌడ్ భౌతిక ఖాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట నాయకులుల క్ష్మయ్య తదితరులు ఉన్నారు.

22న వ్యాసరచన పోటీలు : డీఈవో

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 20 : జంతు సంక్షేమ పక్షోత్సవాల సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, కేజీబీవీ, మోడల్ స్కూల్ 8,9వ తరగతుల విద్యార్థులకు ఈ నెల 22వ తేదిన వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు డీఈవో గోవిందరాజులు శనివారం ప్రకటనలో తెలిపారు. కాలుష్య నివారణ చర్యలు ప్రకృతికి జంతువులకు ఏ విధంగా సహకరిస్తాయో వివరించడం గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి పాఠశాల నుంచి ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థి వ్యాసరచన పేపర్లను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో 22వ తేదీ సాయంత్రం 5గంటల్లోపు జిల్లా సైన్స్ అధికారికిఅ ందజేయాలనిపేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు 10 ప్రదర్శనలు ఎంపిక

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 20 : రాష్ట్రస్థాయి వైజ్ఞానిక పోటీలకు జిల్లా నుంచి 10 ప్రదర్శనలు ఎంపిక చేసినట్లు డీఈవో గోవిందరాజులు శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. జనవరి 1వ తేది నుంచి 11వ తేది వరకు ఆన్‌లైన్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన పోటీలకు 287 ప్రదర్శనలు రాగా అందులో నుంచి విద్యార్థుల ప్రదర్శనలు పది, ఉపాధ్యాయులది ఒక ప్రదర్శన రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. ప్రదర్శనలను 22వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా ఆన్‌లైన్‌లో లింక్ నమోదు చేయాలని పేర్కొన్నారు.

ముళ్ల పొదలను తొలగించిన ఆటో డ్రైవర్లు

కొల్లాపూర్, జనవరి 20: మండలంలోని చుక్కాయపల్లి-కుడికిళ్ల గ్రామాల మధ్య రోడ్డు కిరువైపులా పెరిగిన ముళ్లపొదలను ఆటోడ్రైవర్లు తొలగించారు. కుడికిళ్ల గ్రామం నుంచి కొల్లాపూర్ వెళ్లే ఆర్‌అండ్‌బీ రహదారిలో మలుపులు అధికంగా ఉండడంతో వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. దీంతో తామంతా ఏకమై వాటిని తొలగించామన్నారు. కార్యక్రమంలో మల్లేశ్ , రామ్‌లక్ష్మణ్, హరికృష్ణ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

చట్టాలపైవిద్యా ర్థులకుఅవ గాహనకల్పి స్తున్న జడ్జి సబిత

- సీనియర్ సివిల్ జడ్జి సబిత

బిజినేపల్లి, జనవరి 20: ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి సబిత అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉన్నట్లయితే భవిష్యత్తులో ఏవిధంగా ఉపయోగించుకోవచ్చనేదానిపై తెలుసుకోవచ్చన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా అనేక విషయాలను తెలుసుకొని వాటి ద్వారా ప్రజలకు ఎలాంటి ఉపయోగాలున్నాయో తెలియజేశారు. కార్యక్రమంలో చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ మధుసూదన్‌రావు, శ్రీరామ్ ఆర్య, శ్యాంప్రసాద్‌రావు, రాంచందర్, హెచ్ఎం సుమతి, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

- జిల్లా విద్యాధికారి గోవిందరాజులు

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డీఈవో గోవిందరాజులు

నాగర్‌కర్నూల్, జనవరి 20: నాగర్‌కర్నూల్ జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతి ప్రవేశ పరీక్ష శనివారం ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా విద్యాధికారి గోవిందరాజులు తెలిపారు. జిల్లా కేంద్రంలోని లిటిల్‌ఫర్లవర్ హైస్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, బిజినేపల్లి జెడ్పీ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను డీఈవోతో పాటు ప్రభుత్వ పరీక్షల నిర్వాహణాధికారి రాజశేఖర్‌రావు, వెంకటేశ్వర్లుశెట్టి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా 26 పరీక్షా కేంద్రాల్లో 6,602 మంది విద్యార్థులకు గాను 5,128 మందికి గాను 1,474 మంది గైర్హాజరైనట్లు తెలిపారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి రూరల్, జనవరి 20 : పట్టణంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం జవహర్ నవోదయ ప్రవేశపరీక్ష ప్రశాంతంగా నిర్వహించారు. పరీక్షా కేంద్రంలో 289 మంది విద్యార్థులను కేటాయించగా 223 మంది హాజరుకాగా 66 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. విద్యార్థులను ఉదయం 10:30 గంటలకు అనుమతించగా 11:30 నుంచి 1:30 గంటల వరకు పరీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగినవిధంగా ఎంఈవో బాసునాయక్ పర్యవేక్షించారు. కేంద్రం ఆవరణలో వైద్యసిబ్బందిని, పోలీస్ సిబ్బందితో పరీక్షా సజావుగా సాగేలా ఏర్పాటు చేశారు.

కొల్లాపూర్‌లో 53మంది గైర్హాజరు

కొల్లాపూర్, జనవరి 20: నవోదయ విద్యాలయంలో ఆరో తరగతిలో ప్రవేశం కోసం శనివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష పట్టణంలో రెండు కేంద్రాల్లో ప్రశాంతంగా ముగిసింది. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, గాంధీ స్మారకోన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో మొత్తం 380 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 53మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు పరీక్ష నిర్వాహకురాలు శోభారాణి తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

సంపూర్ణ మద్యనిషేధం అమలు చేయాలి

కుడికిళ్ల గ్రామ సభలో సర్పంచ్ జ్యోతిరామ్‌కు వినతిపత్రాన్నిఅం దజేస్తున్నయువ కులు

- గ్రామసభలో వినతిఇచ్చిన యువకులు

కొల్లాపూర్, జనవరి 20: మండలంలోని కుడికిళ్ల గ్రామంలో సంపూర్ణ మద్యనిషేధం అమలు చేయాలంటూ యువకులు శనివారం సర్పంచ్ జ్యోతిరాం అధ్యక్షతన జరిగిన గ్రామసభలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని బెల్టు షాపుల్లో మద్యం, సారా విక్రయాలను అరికట్టేం దు కు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని గ్రామపెద్దల సమక్షంలో తీర్మానం చేశామన్నారు. తీర్మానం కాపీని గ్రామసభలో సర్పంచ్ జ్యోతిరాం, కార్యదర్శికి అందజేశారు.

సారా విక్రేతలను పట్టించిన యువకులు

కొల్లాపూర్, జనవరి 20: సారా రవాణా చేస్తున్న వారిని స్థానిక యువకులు పట్టుకొని ఎక్సైజ్ అధికారులకు అప్పగించిన ఘటన మండలంలోని కుడికిళ్ల గ్రామంలో చోటు చేసుకున్నది. గ్రామస్తుల కథనం శుక్రవారం రాత్రి రెండు ద్విచక్రవాహనాలపై ముగ్గురు వ్యక్తులు సారాను కుడికిళ్ల గ్రామానికి తరలిస్తుండగా స్థానిక యువకులు మాటు వేసి పట్టుకొని వారి నుంచి 26లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఎక్సైజ్ అధికారులకు సమాచారమిచ్చి ద్విచక్రవాహనాలు, సారాతో పాటు ముగ్గురు నిందితులను అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేషన్‌బియ్యం పట్టివేత

బియ్యంతో పోలీసులు,డీ టీర వికుమార్

చారకొండ, జనవరి 20 : మండలంలోని సారంబండతండాకు చెందిన దస్రునాయక్ టాటాఏసీ ఆటోలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా శనివారం తెల్లవారుజామున మండల కేంద్రంలో ఎస్సై రవి ఆధ్వర్యంలో ఆరుక్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నారు. వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ రవికుమార్‌యాదవ్ పరిశీలించి బియ్యం స్వాధీనం చేసుకున్నారు. మండలంలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఫర్టిలైజర్ షాప్ తనిఖీ

తాడూరు, జనవరి 20 : మండలంలోని ఐతోల్ గ్రామంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం ఎరువుల దుకాణాన్ని శనివారం మండల వ్యవసాయాధికారి సాయిరమేశ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులు కొనే రైతుల ఆధార్ నెంబర్ ఖచ్చితంగా నమోదు చేయాలని డీలర్ చంద్రశేఖర్‌కు సూచించారు. అలా చేయకపోతే ఫర్టిలైజర్ యాక్ట్ ప్రకారం లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు.

బస్సుఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు

కల్వకుర్తి రూరల్, జనవరి 20 : ఆర్టీసీ బస్సు, బైక్‌ను ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన మండలంలో శనివారం చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. మండలంలోని ముకురాల గ్రామానికి చెందిన పరమేశ్వర్‌రెడ్డి ఆయన కుమారుడు బైక్‌పైన కల్వకుర్తి వైపు వస్తుండగా కల్వకుర్తి నుంచి పంజుగుల వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు ప్రమాదవశాత్తు ఢీకొనడంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారికి కల్వకుర్తిలో ప్రథమ చికిత్స చేసి అనంతరం మెరుగైన చికిత్సకోసం హైదరాబాద్‌కు తరలించారు.

మళ్లీ దొంగలు పడ్డారు..

వెల్దండ జనవరి 20 : మండలంలో చోరీల పర్వం కొనసాగుతూనే ఉంది. మండల పరిధిలోని పల్లుతాండలో ఒకే రోజు 6 ఇండ్లలో చోరి జరిగింది. తాండకు చెందిన కేశ్లీ, పాండు, హేమ్లా, రాజు, వినోద్, చందుల ఇండ్లలో శుక్రవారం రాత్రి దుండగులు ఇండ్ల తాళాలు పగులగొట్టి 3తులాల బంగారు ఆభరణాలు, రూ.40 వేలు నగదును ఎత్తుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు. దీనిపై పోలీసులు క్లూస్ టీంతో విచారణ చేపట్టారు.

నిజాయితీ చాటుకున్న కండక్టర్

అచ్చంపేటరూరల్, జనవరి 20 : అచ్చంపేట నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సులో శనివారం డిండికి చెందిన లక్ష్మయ్య అనే వృద్ధుడు తన సెల్ ఫోన్ మరిచిపోయాడు. గమనించిన కండక్టర్ రమేశ్ రెడ్డి లక్ష్మయ్య ఫోన్‌లోని బంధువు నెంబర్‌కు ఫోన్ చేసి విషయం తెలపడంతో వారు లక్ష్మయ్యకు సమాచారమిచ్చారు. దీంతో లక్ష్మయ్య కండక్టర్ రమేశ్ రెడ్డి దగ్గరికి వెళ్లి ఫోన్ తీసుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య కండక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రయాణికులు,ఆర్టీసీ సిబ్బంది కండక్టర్‌ను పలువురు అభినందించారు.

ఓటరు జాబితాను త్వరగా పూర్తిచేయాలి

- అదనపు కలెక్టర్ మోహన్‌రావు

జాబితానుప రిశీలిస్తున్నాఅద నపుకలె క్టర్

ఊర్కొండ, జనవరి 20 : మండలంలోని బీఎల్వోలు ప్రతి గ్రామంలోని ఓటర్లు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి జాబితాను త్వరగా పూర్తిచేయాలన్నారు. మండల పరిధిలోని ముచ్చర్లపల్లిలో శనివారం రోజు ఏర్పాటు చేసిన ఓటరు జాబితా కార్యక్రమంలో మహబూబ్‌నగర్ రెవన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు ఓటరుజాబితాను పరిశీలించారు. కార్యక్రమంలో తాసీల్దార్ చిన్నకిష్టప్ప, గిర్దావార్ సతీశ్, పంచాయతీ కార్యదర్శి శ్రీరామ్ పాల్గొన్నారు.

చారకొండలో..

చారకొండ, జనవరి 20 : మండలంలో 18 ఏండ్లు నిండిన యువత తప్పకుండా ఓటరు నమోదు చేసుకోవాలని తాసీల్దార్ ప్రమీల అన్నారు. శుక్రవారం చారకొండ, సిరుసనగండ్ల, తుర్కలపల్లి, జూపల్లి తదితర గ్రామాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు.

బాధిత కుటుంబానికి మున్సిపల్ చైర్మన్ పరామర్శ

కల్వకుర్తి, జనవరి 20 : పట్టణంలో తిలక్‌నగర్ కాలనీకి చెందిన యాదయ్య కుటుంబాన్ని శనివారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం పరామర్శించారు. అనారోగ్యంతో యాదయ్య మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న వారు బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సూర్యప్రకాశ్‌రావు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

శివ కన్నెస్వాములకు మాలదుస్తుల అందజేత

కల్వకుర్తి, జనవరి 20 : మహా శివరాత్రిని పురస్కరించుకుని శివమాలలు ధరించే శివకన్నెస్వాములకు శనివారం దుస్తులు, మాలలను గురుస్వామి ఆనంద్‌గౌడ్ అందజేశారు. మండలంలోని తర్నికల్ గ్రామానికి చెందిన సతీష్, తోటపల్లి గ్రామానికి చెందిన రాజుల ఆధ్వర్యంలో దుస్తువులను అందజేశారు. ఈ నెల 26 నుంచి మండల శివ దీక్షలు ప్రారంభమవుతాయని వారు చెప్పారు.

సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వినతి

అచ్చంపేటటౌన్, జనవరి 20: సమస్యలను పరిష్కరించాలంటూ శనివారంవైద్య ఆరోగ్య శాఖా మంత్రి రాజనర్సింహకు ఆశ వర్కర్లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్ల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రజిత మాట్లాడుతూ డిసెంబర్ వరకు చెల్లించాల్సిన వేతనాలను వెంటనే చెల్లించాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వం తమకు ప్రతి నెల మొదటి వారం లోనే వేతనాలను అందించిందని ఆమె గుర్తు చేశారు.

నిధులు మంజూరు చేయాలని..

వెల్దండ, జనవరి 20 : స్థానిక ప్రభుత్వ దవాఖానకు నిధులు మంజూరు చేయాలని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్ వినతి పత్రం అందజేశారు. శనివారం హైదరాబాద్ నుంచి అచ్చంపేటకు వెళ్తున్న మంత్రులకు మండల కేంద్రంలో ఘనస్వాగతం పలికి సన్మానం చేశారు.

రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

కల్వకుర్తి, జనవరి 20 : రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని లయన్స్‌క్లబ్ జిల్లా చైర్మన్ రాంచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఈనెల 22న బాలరాముడి విగ్రహానికి ప్రాణఃప్రతిష్ఠ చేసుకున్న సందర్భంగా శనివారం వెంకటాపూర్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పీఆర్‌వో పాషా, కిషోర్‌రెడ్డి పాల్గొన్నారు.

శోభాయాత్రను విజయవంతం చేయాలి

అచ్చంపేటటౌన్, జనవరి 20: అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకొని ఆదివారం అచ్చంపేట పట్టణంలో నిర్వహించే శోభాయాత్రను విజయవంతం చేయాలని విశ్వహిందూపరిషత్ అచ్చంపేట ప్రఖండ అధ్యక్షుడు పి.వెంకటేశ్వర శర్మ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఆదివారం సాయంత్రం 4:30 గంటలకు భ్రమరాంబ ఆలయం నుంచి ప్రారంభమయ్యే శోభాయాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు.

22న పాఠశాలలకు సెలవు ప్రకటించాలి

ఉప్పునుంతల, జనవరి 20 : అయోధ్యలోని రామాలయంలో శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈ నెల 22న పాఠశాలలకు సెలవు ఇవ్వాలని కోరుతూ శనివారం తాసీల్దార్ తభితారాణికి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేఖర్ పాల్గొన్నారు.

ఇంటింటికీ రాములోరి అక్షింతలు

బల్మూరు, జనవరి 20 : మండలంలోని పోల్లెపల్లి , తుమ్మెన్‌పేట, జినుకుంట, మహదేవపూర్, చెన్నరం, బల్మూరు, కొండనాగుల, రాంనాగర్‌కాలనీ తదితర గ్రామాల్లో శనివారం ఆలయ కమిటీ సభ్యులు అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాజేందర్‌గౌడ్, సర్పంచ్ సువర్ణా అశోక్‌రావు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రంగాపూర్ ఉర్సు

దర్గాసమీపంలో కిటకిటలాడుతున్న భక్తులు

అచ్చంపేటరూరల్, జనవరి 20: మండలంలోని రంగాపూర్ నిరంజన్ షావలీ దర్గా ఉర్సు, ఉమా మహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం రంగాపూర్ భక్తులతో కిటకిలాడింది. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే ఉర్సు, బ్రహ్మోత్సవాలకు నల్లమల ప్రాంతంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి దర్గాలో ప్రార్థనలు నిర్వహించడంతో పాటు ఉమా మహేశ్వరుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాలను పురస్కరించుకొని ఉమామహేశ్వరంలో స్వామి వారికి రుద్రాభిషేకం, రుద్రహోమం పూర్ణహుతి, వసంతోత్సవం తదితర కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ కందూరు సుధాకర్, కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ రాములు దర్శించుకుని స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు.

రూర్బన్ మిషన్ పనులు పరిశీలన

పెద్దకొత్తపల్లి, జనవరి 20: మండల పరిధిలోని వెన్నచర్ల గ్రామంలో రూర్బన్ మిషన్ పథకం కింద చేపడుతున్న గ్రంథాలయ భవన నిర్మాణం, మీసేవా కేంద్రం, బస్సు షెల్టర్ పనులను శనివారం ఎంపీపీ ప్రతాప్‌గౌడ్ పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈనెల చివరలో భవనాలను ప్రారంభించనునట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

లీజుకు ఇవ్వబడును

★ఎదిర, యేనుగొండ 60 ఫీట్ రోడ్డుపై NALA అనుమతి పొందిన 2 ఎకరాల భూమి కమర్షియల్ లీజుకు ఇవ్వబడును, సంప్రదించండి: Cont: 9182290131

NT-MBNR

EDUCATION

★Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.

NT-319803-All

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.

NT-319418-All

BUSINESS OFFER

★Profit! Profit! Profit! కల్వకుర్తిలో రూ. 15 లక్షలు పెట్టుబడి పెట్టండి, 605 గజాల ప్లాట్ మీ సొంతం చేసుకోండి & 15 లక్షల